# మునగకొమ్మ ★

రచన : శ్రీ తమ్మిశెట్టి రామారావు.

అది గోధూళి వేళ.

అప్పుడే గుడినుండి వచ్చింది తాయారమ్మ. పూలసజ్జలోని అరటిపండూ-కొబ్బరిచెక్కా కామేశ్వరి చేతిలో పెట్టింది. భక్తిపూర్వకంగా ప్రసాదాన్ని కళ్ళకద్దుకుంది కామేశ్వరి.

తాయారమ్మ పెరట్లోకి వెళ్ళింది. అంతలోనే ఏదో చెప్పడం మర్చిపోయిన దానిలా విసురుగా వచ్చింది.

'అన్నట్టు శ్రీహరి వచ్చాడట ఇటు రాలేదా?' అంది కూతురితో.

'లేదు' ముక్తసరిగా చెప్పింది కామేశ్వరి.

'అలాగా' అంటూ వంటింటివైపు నడిచింది ఆమె.

వరండాలో ఒక్కర్తె వుంది కామేశ్వరి. ఆమె చూపులు వీధివైపు వున్నాయి. పేంటూ-షర్టు వేసుకుని ఎవరు వెళుతున్నా శ్రీహరిగా భ్రమించి ఆశగా తలుపు వారనుంచి చూస్తోంది. అంతలోనె ఆమెని వాస్తవం వెక్కిరించడంతో తనలోతనే బాధపడిపోతోంది.

తనకు తెలుసు శ్రీహరి ఇటు రాడు. రేపటివరకూ వుంటాడో లేదో. శ్రీహరిని ఎలాగైనా చూడాలి. అయినా అతనికి తన ముఖం ఎలా చూపించగలదు?... అతనికీ విషయం ఎప్పుడో తెలిసిపోయి వుంటుంది. అయినా శ్రీహరిని తను ఒక్కసారి చూడాలి. అతడు చీదరించుకున్నా ఫర్వాలేదు. పల్కరించకపోయినా ఫర్వాలేదు.

అప్పుడే కనుచీకటి పడుతోంది. తల్లి వంటింటిలో వుంది. ఇదే మంచి సమయం అనుకుంది.

అందుకే గేటు తలుపు తీసింది. తన్ను ఎవరైనా చూస్తారేమోనని నెత్తిమీద పైటకొంగు కప్పుకుంది. వడివడిగా నడక సాగించింది.

♦ ♦ ♦

అది రామకోవెల వెనకవున్న పెంకిటిల్లు. చుట్టూ తడికల దడి వుంది. ఆ తడికల సందుల్లోంచి వరండాలోని వెలుతురులో అక్కడి మనుషులు కనిపిస్తున్నారు.

పెరట్లోని అందమైన పూలమొక్కలు ముందుటిలా కామేశ్వరిని ఆహ్వానిస్తున్నాయి. కాని అక్కడికి వచ్చేసరికి ఆమె కాళ్ళకి సంకెళ్ళు పడిపోయాయి. కామేశ్వరి సంశయించి అక్కడే నిలబడిపోయింది.

'నువ్వనుకున్నట్లు ఆ కామేశ్వరి అప్పట్లా లేదురా హరీ!' పినతల్లి అంటోంది.

'అంటే! పిన్నీ!' ఆశ్చర్యంగా అన్నాడు శ్రీహరి.

'అంటే! ఆవిడగారు చెడిపోయింది తలచెడి ఇంట వుందని అందరం సానుభూతి చూపించాం. కానీ ఇలా బరితెగిస్తుందని ఎవ్వరం అనుకోలేదు'

'పిన్నీ! కామేశ్వరిని అపార్థం చేసుకుంటున్నావు ఇప్పటికే భగవంతుడు ఆమెకి చాలా అన్యాయం చేశాడు. పైగా ఆమెపై అభాండాలు ఎందుకు వేయడం.'

హరీ! నన్నే అపార్థం చేసుకుంటున్నావా? నీ తల్లి చనిపోతూ నిన్ను నా చేతిలో పెట్టింది. నా బిడ్డలతో పాటే నిన్ను కంటిలో పెట్టుకునీ, కడుపుకట్టుకుని నిన్ను పెంచాను. అలాగే నువ్వు మనసుపడ్డ కామేశ్వరినీ ఆప్యాయంగా చూస్తూ వచ్చాను. కానీ అసలు కామేశ్వరి నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించలేదురా! నీకు పెద్ద వుద్యోగం వస్తుందేమోనని ఎదురుచూసింది. నీకు ఎంతకీ వుద్యోగం రాలేదు. అందుకే ఏదో సంబంధం వస్తే భూమి గట్రా వుందని నమ్మి ఆ పెళ్ళికి ఒప్పుకుంది. తీరా చూస్తే అదంతా వట్టిదని తెలిసిపోయింది. నువ్వు నమ్ముతావో లేదో! కామేశ్వరే మొగుడికి విషం పెట్టి చంపిందట!'

'నీ మాటలు నమ్మలేకపోతున్నాను పిన్నీ! కామేశ్వరి అటువంటిది కాదు! నన్ను నిజంగానే ప్రేమించింది! పెద్దల మాటమీద మరో సంబంధం చేసుకుంది, విధి వైపరీత్యం! ఆమె నుదిటిబొట్టు రాలిపోయింది! ఎన్నో ఆదర్శభావాలు వున్న నేను, కామేశ్వరిని వితంతు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. కాని అప్పుడు కూడా నాకు వుద్యోగం లేదని ఆమె నిరాకరించింది.

'నిజంగా నీ మీద ప్రేమే వుంటే ఎంగేజ్ నిరాకరిస్తుంది...ఇప్పుడు తెలుస్తూనే వుంది. ఆవిడగారు డబ్బు మనిషి! అందుకే ఉత్తముడైన వారసుడని ఆ నీలకంఠాన్ని కల్లో కనుకుంది.'

క్షణంసేపు కలవరపాటుకని కూర్చుండిపోయాడు శ్రీహరి. తను ఇన్నాళ్ళూ ఎన్ని రంగుల కలలు కన్నాడు. కామేశ్వరి తనని మానీ గిరికంటే సుందరుడని అతిలో బయలుదేరి వచ్చాడు కానీ ఆమె అప్పుడే తన కోపిందని తను వూళ్ళో కాలు పెట్టగానే తెలిసింది. మొదట్లో కాదు అని నమ్మలేకపోయాడు తను. తీరా దేవతలాంటి పిన్ని కామేశ్వరి చెడిపోయిందని బల్లగుద్ది చెప్తుంటే ఇంకా మూర్ఖుడిలా ఎలా నమ్మకుండా వుండగలడు? కాలం ఎంతలో ఎంత మార్పు తీసుకొస్తుంది!

చిన్నప్పటినుంచీ కాజాలుకట్టి, బట్టలుకట్టి కష్టపడి చదువుకున్న బియ్యే డిగ్రీ తనకి వుద్యోగం ఇప్పించలేక పోయింది. ఆనాడు హాబీగా నేర్చుకున్న టైపింగ్ ఇప్పుడు జీవనోపాధి అయ్యింది!

సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం క్రింద ప్రభుత్వం తనకి రెండు టైపుమిషన్లు, ఓ కేరలాగ్ మిషను ఇచ్చింది. వైజాగ్‌లో పెద్ద సెంటర్లో తను టైపింగ్ షాపు ఓపెన్ చేశాడు. చేతిక్రింద పనివాళ్ళని పెట్టుకున్నాడు. నాలుగేళ్ళలో తన జీవితమే మారిపోయింది.

మారనిదల్లా తన మనసు మాత్రమే!

'మనసు బాగోలేదు. వెళ్ళిపోతాను పిన్నీ! ఇంక



"శ్రీ బాలసుబ్రహ్మణ్యా"

పంపులు - మోటార్లు

IS - 325

BMF

శ్రేష్ఠమైన లోహాలతో పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.



విశేషాంశాలు

- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు.
- ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది.
- నిశ్శబ్దంగా పరుగు
- శ్రేష్ఠమైన తయారింపు.
- ఖర్చు తక్కువ.

: తయారుచేయువారు :

బాలసుబ్రహ్మణ్యా ఫౌండరి

పటేల్ రోడ్ (ఫోన్ నెం. 24318) కోయంబత్తూరు - 641 009.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు:—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం. 567-2, రాష్ట్రపతి రోడ్,

సికింద్రాబాద్ (ఎ.పి.)

ఈ పూర్వోత్తరం కూడా వుండదేమో.'

తడికి చాటున నిలబడ్డ కామేశ్వరికి శ్రీహరి చివరి మాటలు వినబడ్డాయి. ఇంక అక్కడ వుండకూడదని నిశ్చయించుకుంది. మనసు ఎంతో వికలంగా వుంది. అందుకే పెరటిబయట తులసికోటవైపు నడిచింది.

శ్రీహరి మాటలు వాళ్ళ పిన్నిని కదిలించాయి.

'ఊరికే మనసు పాడు చేసుకోకు. మాకు నచ్చిన సంబంధం చూశాం. నీకూ నచ్చితే కట్నం కానుకలు మాట్లాడుకోవచ్చు'

'అన్నీ ఇప్పుడెందుకు పిన్నీ! బాబాయి వస్తే నేను వచ్చి వెళ్ళానని చెప్పు' అంటూ లేచాడు శ్రీహరి.

* * *

వాడిపోతున్న తీగకి తను నీళ్ళుపోసి బ్రతికించాడు. మరొకడు ఆ తీగ పువ్వుల్ని ఆఘ్రాణిస్తున్నాడు.

భర్త చనిపోయిన తర్వాత విచారంతో మంచం పట్టింది కామేశ్వరి! ఇంట్లోని తల్లిదండ్రులు కూడా ఆమెని ఓదార్చలేకపోయారు.

ఆమె పరిస్థితికి చలించిపోయాడు శ్రీహరి! తను అప్పటికి నిరుద్యోగి కాబట్టి ఆమెని ఆదుకొనే స్థితిలో లేడు! వుద్యోగంకోసం పెట్టిన దరఖాస్తులకు, వెళ్ళిన ఇంటర్వ్యూలకు లెక్క లేదు.

ఆఖరికి వుద్యోగం దొరుకుతుందన్న నమ్మకం తనలో బలహీనపడిపోయింది. తన స్థితిని గమనించి తనను కొడుకులా పూజించుకునే టైలర్ సాబ్ ఒకరోజున ఒక సలహా యిచ్చాడు.

'హరీ! నీకు టైలరింగ్ బాగా వచ్చును కదా! బజార్‌లో షాపు పెట్టుకుంటే మంచి వృద్ధిలోకి వస్తావు. మంచి ఆదాయం కూడా వస్తుంది. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు స్కీము క్రింద ప్రయత్నించు'

ఆ సలహా బాగా నచ్చింది తనకి. మారు మాట్లాడకుండా వెళ్ళిపోయి రాత్రంతా ఆలోచించుకుని భవిష్యత్తు నిర్ణయించుకున్నాడు తను!

అందాకా టైలర్ సాబ్ దగ్గరే పనికి కుదిరాడు. తన సంపాదనతో కామేశ్వరికి పళ్ళూ-మందులూ కొని పట్టుకెళుతున్నాడు. ఆమెకి ధైర్యం చెప్పి ఎట్టకేలకి మనిషిని చేయగలిగాడు తను!

కామేశ్వరి ఇప్పుడు ఆరోగ్యంగా తిరుగుతోంది. గతాన్ని మర్చిపోయింది.

ఆ రోజు కామేశ్వరి పూజకని రాముని కోవెలకి వచ్చింది. అక్కడె శ్రీహరికూడా వున్నాడు. ఇద్దరూ అర్చన చేయించుకుని గుడి ప్రాంగణంలో కూర్చున్నారు! అప్పుడే మనసులోని మాట బయటపెట్టాడు శ్రీహరి!





మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసముగు, అత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారించుచున్నాము. వ్యాపారులు మాకు వ్రాయించి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

**BHAVANI - 638 301.**

**P. B. No. 38.** **Phone No.: 265**



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

# - జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతి ప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్లులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును. ½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

——————: వివరములకు :——————

Grams: "NAIDUBROS" Phone: Office: 24997 Works; 22757

**THE EL-P-EM INDUSTRIALS**

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

**M/s. Coimbatore Engineering Services, 139, Rastrapathi Road, Secunderabad - 3.**

**M/s. Sriram Enterprises, 13/85, Jayachamarajendra Road, Bangalore - 2.**


'హరీ! తెలిసి తెలిసి మూగ బొమ్మను కట్టుకో ముంటావా?' అంటూ లేచి వెళ్ళిపోయింది కామేశ్వరి!

హతాశుడైపోయాడు శ్రీహరి! తను సంపాదనపరుడు కాదని ఆ మాట కామేశ్వరి అంది కాబోలు అనుకున్నాడు. అందుకే కష్టపడి ఆస్థి సంపాదించాలని వైజాగ్ వెళ్ళిపోయాడు తను!

* * *

పదమూనే చెఱువు గట్టువైపు వచ్చాడు శ్రీహరి! కామేశ్వరిని చూడకుండా వెళ్ళిపోతున్నందుకు మనసులో వెలితిగా వుంది. ఆ చెఱువుగట్టు చుట్టూ కొబ్బరిచెట్లు వున్నాయి. చిన్నప్పుడు కామేశ్వరీ తనూ అక్కడే ఆడుకునేవాళ్ళు! ఇప్పుడు చీకట్లో కొబ్బరిచెట్లు మసగ్గా కనబడుతున్నాయి!

'హరీ' అంది ఆడగొంతు!

అది కామేశ్వరిదే అని కనిపెట్టాడు శ్రీహరి!

'వెళ్ళిపోతున్నావా?'

'వెళ్ళక ఇక్కడేం మిగిలింది నాకు.'

'నిజమే! నేను నీకు తీరని ద్రోహం చేశాను. డబ్బు ప్రలోభంలో పడి కాలు జారాను. కాని నిన్ను వంచన చేయబోయి నేనే వంచన పడిపోయాను. నన్ను క్షమించు!'

'కామూ! నువ్వు ఆనాడు నన్ను మూగబొమ్మతో పోల్చావు! నీ ఆంతర్యం అర్థమైంది. అందుకే డబ్బు సంపాదనకోసం పట్నం పోయాను. స్వశక్తిమీద సంపాదనపరుణ్ణయ్యాను. కానీ జీవితంలో ఏదో పోగొట్టుకున్నట్టు ఇప్పుడు బాధగావుంది. ఇంక నాకు జీవితంలో సుఖం వుండదు. నువ్వయినా సుఖపడు!'

'హరీ! నీ ప్రేమను అర్థంచేసుకోలేక ఆరోజు నిన్ను మూగబొమ్మగా భావించాను నేను, ఈరోజు మూగబొమ్మగా నీ ముందు నిలబడుతున్నాను. ఈ మూగబొమ్మ ఏ గాలివానకైనా విరిగిపోయిందని తెలిసిననాడు ఒక కన్నీటిబొట్టు రాల్చు అంతే!'

నిశ్చింతం అటుగా రాండతో అక్కణ్ణుంచి వడివడిగా కదిలిపోయింది కామేశ్వరి.

రైల్వేస్టేషనువైపు దారితీశాడు శ్రీహరి.